'నమస్తే' యూనిట్ కార్యాలయంలో జెండావిష్కరణలో పాల్గొన్న సిబ్బంది

విద్యార్థినులకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి

కామారెడ్డిలో జెండాను ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి

ఎల్లారెడ్డిలో జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే మదన్ మోహన్

మద్నూర్‌లో విద్యార్థినికి బహుమతిని అందజేస్తున్న జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు

రెపరెపలాడిన త్రివర్ణ పతాకం

- అట్టహాసంగా గణతంత్ర వేడుకలు
- ఎల్లారెడ్డిలో జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే మదన్‌మోహన్, కౌలాస్ కోటలో ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు
- ఆకట్టుకున్న విద్యార్థుల వేషధారణ

నమస్తే తెలంగాణ యంత్రాంగం, జనవరి 26: గణతంత్ర దినోత్సవాన్ని జిల్లావ్యాప్తంగా శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రాల్లోని ప్రభు త్వ కార్యాలయాల్లో అధికారులు, పార్టీ కార్యాలయాల వద్ద నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో అధ్యాపకులు, ఉపాధ్యాయులు జాతీయపతాకాన్ని ఎగురవేశారు. విద్యార్థుల వేషధారణ, మార్చ్ ఫాస్ట్, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులను అందజేశారు. కామారెడ్డిలోని జిల్లా అదనపు కోర్టు ఆవరణలో జిల్లా జడ్జి శ్రీదేవి, ఎస్పీ కార్యాలయంలో సింధూశర్మ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ముజీబుద్దీన్ నివాసం వద్ద బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ జాహ్నవి జెండాను ఆవిష్కరించారు. ఎల్లారెడ్డిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మదన్ మోహన్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు జుక్కల్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, కౌలాస్‌కోటపై జాతీయ జెండాను ఎగురవేశారు. కౌలాస్ కోటను పర్యాటకంగా తీర్చిదిద్దుతామని అన్నారు.

మద్నూర్‌లో నృత్యాలు చేస్తున్న చిన్నారులు

కామారెడ్డిలో జెండాను ఎగురవేస్తున్న సీనియర్ సిటిజన్స్

జుక్కల్ ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ యశోద

పిట్లం మండలపరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ కవిత

బిచ్కుందలో జెండాను ఎగురవేస్తున్న మాజీ ఎమ్మెల్యే షిండే

నిజాంసాగర్‌లో బహుమతులు అందజేస్తున్న ఎంపీపీ జ్యోతి

పెద్ద కొడప్‌గల్ తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ దశరథ్

రామారెడ్డిలో విద్యార్థుల మార్చ్‌ఫాస్ట్

గాంధారిలో జెండాను ఎగురవేస్తున్న తహసీల్దార్ జానకి

గాంధారిలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ర్యాలీ

మాచారెడ్డి పోలీస్ స్టేషన్‌లో..

బాన్సువాడలోని ఆర్డీవో కార్యాలయంలో..

నస్రుల్లాబాద్‌లో..

క్యాంపు కార్యాలయం వద్ద జెండా ఎగురవేస్తున్న జుక్కల్ ఎమ్మెల్యే

భిక్కనూరులో..

రాజంపేటలో..

బాన్సువాడలోని మున్సిపల్ కార్యాలయంలో..


బీబీపేట్‌లో ఎంపీపీ బాలామణి..

జిల్లా కోర్టు ఆవరణలో జెండాను ఆవిష్కరిస్తున్న జిల్లా జడ్జి శ్రీదేవి

ఎస్పీ కార్యాలయంలో జెండాకు వందనం చేస్తున్న సింధూశర్మ

కామారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జాహ్నవి..

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
భారత ప్రభుత్వ రంగ సంస్థ
న్యూ టౌన్ కామారెడ్డి శాఖ (19891)
NGO's కాలనీ, కామారెడ్డి-503111.

సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు
SARFAESI యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు

తేది: 31-10-2023
ప్రదేశం: న్యూ టౌన్ కామారెడ్డి

వీరికి, **దరఖాస్తుదారు: కస్తూరి నాగరాజు** తండ్రి కె. రాజేశం, ఇంటి నం. 1-65, ఇసాయిపేట్ గ్రామం, మాచారెడ్డి మండలం, కామారెడ్డి జిల్లా-503144. ఫోన్ నం. 9949148080
సహ-దరఖాస్తుదారు: కస్తూరి స్వప్న భర్త కస్తూరి నాగరాజు, ఇంటి నం. 1-65, ఇసాయిపేట్ గ్రామం, మాచారెడ్డి మండలం, కామారెడ్డి జిల్లా-503144. ఫోన్ నం. 9949148080
హామీదారు: గొరిశెట్టి రాజేశ్వర్, ఇంటి నం. 5-3-618, విద్యానగర్ కాలనీ, కామారెడ్డి-503111. ఫోన్ నం. 9440575155
సర్/మేడమ్,
సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(3)తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద నోటీసు.
ఇందులో చిరునామాదారు నం.1,2&3 అయిన మీరు మా **కామారెడ్డి శాఖ** నుండి దిగువ తెలిపిన రుణ సదుపాయాలు వినియోగించుకున్నారు మరియు బకాయిలు/వాయిదా/వడ్డీ చెల్లింపులో విఫలమైనందున మరియు ఖాతాల నిర్వహణ సంతృప్తికరంగా లేనందున, ఇన్‌కం రికగ్నిషన్ & ప్రుడెన్షియల్ అకౌంటింగ్ నియమాలకు అనుగుణంగా RBI మార్గదర్శకాల ప్రకారం మీ ఖాతా/లు 29-10-2023 నాటికి నిరర్థక ఆస్తిగా వర్గీకరించబడినది/వి. మీ ఖాతా/లలో 29-10-2023 నాటికి మొత్తం రూ. 36,93,672.34 (ముప్పై ఆరు లక్షల తొంభై మూడు వేల ఆరు వందల డెబ్బై రెండు రూపాయల ముప్పై నాలుగు పైసలు మాత్రమే)లు బకాయిగా ఉన్నది. పైన తెలిపిన ఖాతా/లలో నం.1 అయిన మీరు బ్యాంక్‌కు చెల్లించవలసిన బకాయి మొత్తం వివరాలు దిగువ ఇవ్వబడినవి:

ఖాతా నం. & సదుపాయం	NPA తేది నాటికి అనగా 29-10-2023 నాటికి బకాయి మొత్తం (రూ.లలో)	వర్తించని వడ్డీ 30-10-2023 నుండి 31-10-2023 వరకు (రూ.లలో)	అపరాధ వడ్డీ (అసలుకు) (రూ.లలో)	బ్యాంక్ ద్వారా భరించబడిన వ్యయం/ ఛార్జీలు (రూ.లలో)	NPA తేది అనగా 29-10-2023 నుండి రాబట్టుకొన్న బకాయిలు	తేది నాటికి మొత్తం బకాయిలు (రూ.లలో)
198930100002485 (HLGEN)	36,93,495.34	2,007.00	177.00	0.00	0.00	36,95,679.34

బ్యాంక్‌కు బకాయి అయిన నగదు లేదా నగదు బకాయి తిరిగి చెల్లింపు సెక్యూర్ చేయుటకు శ్రీ కస్తూరి నాగరాజు తండ్రి కె.రాజేశం (తనఖాదారు పేరు) గారు బ్యాంకు పేరున డాక్యుమెంట్లు ఎగ్జిక్యూట్ చేసారు మరియు దిగువ వివరించిన స్థిరాస్తి తనఖా రూపంలో సెక్యూరిటీ ఇంటరెస్ట్ కల్పించినారు:

స్థిరాస్తి వివరణ

1072.0 చదరపు గజాల మొత్తం భూమిలో 59.0 చదరపు గజాల వస్త్రీర్లపు అవిభాజ్య వాటా భూమితోపాటు, కార్ పార్కింగ్‌తో 1341.0 చదరపు అడుగుల బిల్టప్ ఏరియా కలిగి, L.P.No. 17/67 ప్రకారం సర్వే నం.లు 772 & 773లోని ఖాళీ ప్లాట్ నం. 47 యొక్క తూర్పువైపు పోర్షన్, ఖాళీ ప్లాట్ నం. 54 & ఖాళీ ప్లాట్ నం. 55లో నిర్మించబడిన, శ్రీ మహాలక్ష్మీ రెసిడెన్సీ యొక్క మున్సిపల్ ప్లాన్ ప్రకారం గ్రౌండ్ ఫ్లోర్‌లో సంపూర్ణంగా పూర్తిచేయబడిన ఫ్లాట్ నం.102 యావత్తు. **భూమి సరిహద్దులు:** తూర్పు: 50-0 అడుగుల వెడల్పు రోడ్డు, పశ్చిమం: పొరుగువారి ఖాళీ ప్లాట్, ఉత్తరం: మహ్మద్ యూసఫ్ అలీ ఇల్లు, దక్షిణం: నంగునూరి సుగుణ ఇల్లు, **ఫ్లాట్ సరిహద్దులు:** తూర్పు: 7-0 అడుగుల వెడల్పు కారిడార్, పశ్చిమం: ఖాళీ, ఉత్తరం: ఖాళీ, దక్షిణం: ఖాళీ & ఆ తరువాత ఫ్లాట్ నం.101.
కావున, ఈ నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల్లోగా మీ పూర్తి రుణ బకాయిలను చెల్లించాల్సిందిగా మరియు మీ ద్వారా ఎగ్జిక్యూట్ చేయబడిన రుణ డాక్యుమెంట్ల నియమ నిబంధనల ప్రకారం కాంట్రాక్చువల్ రేట్ వంతున తదుపరి వడ్డీ మరియు ఛార్జీలతో కలుపుకుని **రూ. 36,95,679.34 (ముప్పై ఆరు లక్షల తొంభై ఐదు వేల ఆరు వందల డెబ్బై తొమ్మిది రూపాయల ముప్పై నాలుగు పైసలు మాత్రమే)ల** మొత్తాన్ని చెల్లించాల్సిందిగా సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్, 2002లోని సెక్షన్ 13(2) నిబంధనల ప్రకారం మిమ్మల్ని కోరడమైనది. లేనిచో, సదరు చట్టం క్రింద ఇవ్వబడిన ఏదేని లేదా అన్ని హక్కుల్ని ఉపయోగించడం ద్వారా పైన తెలిపిన సెక్యూరిటీలను స్వాధీనం చేసుకొనుటకు మాకు తప్పనిసరి అవుతుంది. చట్టం యొక్క సెక్షన్ 13(13) ప్రకారం ఈ నోటీసు స్వీకరించిన మీదట, బ్యాంక్ యొక్క అనుమతి లేకుండా పై సెక్యూరిటీలను విక్రయించుట లేదా వాటితో లావాదేవీ నిర్వహించుట నుండి మీరు నిరోధించబడివున్నారు/ నియంత్రించబడివున్నారు.
సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకునేందుకు లభించే సమయానికి సంబంధించి SARFAESIలోని సెక్షన్ 13లో సబ్-సెక్షన్(8) నిబంధనలు గమనించవల్సిందిగా మిమ్మల్ని కోరడమైనది.

సం/- అధీకృత అధికారి,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

దివ్యాంగులకు బ్యాటరీ వీల్ చైర్ అందజేత

బాన్సువాడ/బాన్సువాడ టౌన్/బాన్సువాడ రూరల్, జనవరి 26 : బాన్సువాడలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి శుక్రవారం జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. బోర్లంలోని మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బాన్సువాడలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని కోటగిరి, పొతంగల్‌కు చెందిన చంద్రకళ, షేక్‌చాంద్ అనే దివ్యాంగులకు బ్యాటరీ వీల్ చైర్‌ను అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో రైతుబంధు సమితి జిల్లా కన్వీనర్ అంజిరెడ్డి, బాన్సువాడ సొసైటీ చైర్మన్ కృష్ణారెడ్డి, ఎంపీపీ దొడ్ల నీరజ, జడ్పీటీసీ పద్మ, ప్రిన్సిపాల్ ధనలక్ష్మి, మున్సిపల్ చైర్మన్ గంగాధర్, వైస్ చైర్మన్ జుబేర్, మున్సిపల్ కమిషనర్ రమేశ్, ఎమ్మెల్యే పీఏ భగవాన్‌రెడ్డి, బోధన్ సీడీపీవో జానకి, సూపర్ వైజర్లు శ్రీలత, మణి, సుమలత, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గడి కోటలో 'మన సాంస్కృతిక' మేళా

దోమకొండ గడీ కోటలో మన సాంస్కృతిక మేళాలో పాల్గొన్న కలెక్టర్ జితేశ్ వీ పాటిల్

దోమకొండ, జనవరి 26 : మండల కేంద్రంలోని గడీ కోటలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం దోమకొండ ఫోర్ట్, గ్రామాభివృద్ధి సంస్థ, లైఫ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో 'మన సాంస్కృతిక' మేళా నిర్వహించారు. కలెక్టర్ జితేశ్ వీ పాటిల్ హాజరై వస్తువులను పరిశీలించారు. అనంతరం బహుమతులను అందజేశారు. కోర్ కార్బన్ ఎక్స్ సొల్యూషన్ ప్రైవేట్ లిమిటెట్ హైదరాబాద్, పద్మపాణి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వరిలో తడి, పొడి సాగు పద్ధతులపై స్టాల్స్ ఏర్పాటు చేశారు. గడీ కోట వారసుడు అనిల్‌కుమార్ పాల్గొని సాగు పద్ధతులపై రైతులకు వివరించారు. గడి కోట ట్రస్ట్ మేనేజర్ బాబ్జీ తదితరులు పాల్గొన్నారు.

డైరీ ఆవిష్కరణ

కామారెడ్డి, జనవరి 26 : జిల్లా అధికారుల సంఘం ముద్రించిన జిల్లా డైరీని కలెక్టర్ జితేశ్ వీ పాటిల్ శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు మను చౌదరి, చంద్రమోహన్, అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాజారాం, కార్యదర్శి దయానంద్, కోశాధికారి సతీశ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీదేవి ఆలయాన్ని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే హన్మంత్‌షిండే

పూజల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే హన్మంత్‌షిండే

నిజాంసాగర్, జనవరి26: జుక్కల్ మండలంలోని పడంపల్లి గ్రామంలో ఉన్న లక్ష్మీ దేవాలయాన్ని మాజీ ఎమ్మెల్యే హన్మంతిషిండే శుక్రవారం దర్శించుకున్నారు. పూజలు నిర్వహించిన అనంతరం భక్తులతో కలిసి భజనల్లో పాల్గొన్నారు. ఆయన వెంట నాయకులు నీలూపటేల్, సాయాగౌడ్, పడంపల్లి రాజూ పటేల్ తదితరులు ఉన్నారు.

అదుపు తప్పి లారీ బోల్తా

మాచారెడ్డి, జనవరి 26 : మండలంలోని ఘన్‌పూర్ గ్రామశివారులో శుక్రవారం లారీ అదుపు తప్పి బోల్తాపడింది. సిరిసిల్లా నుంచి కామారెడ్డి మీదుగా గుజరాత్‌కు పత్తి పిప్పిని తీసుకొని వెళ్తుండగా ఘన్‌పూర్ శివారులోని కల్వర్టు వద్ద అదుపు తప్పి బోల్తాపడింది. లారీలో డ్రైవర్‌తోపాటు క్లీనర్ ఉన్నారు. వారికి ఎలాంటి గాయాలు కాకపోవడంతో ప్రమాదం తప్పింది.

సోమాయప్ప స్వామికి ఘన స్వాగతం

బిచ్కుంద, జనవరి 26: అయోధ్యలో నిర్వహించిన బాలరాముడి ప్రాణప్రతిష్ఠా కార్యక్రమంలో బిచ్కుందకు చెందిన సోమాలింగ శివాచార్య(సోమాయప్ప) పాల్గొన్నారు. ఆయన శుక్రవారం బిచ్కుందకు రాగా.. మండల ప్రజలు ఘన స్వాగతం పలికారు. రామమందిరం నిర్మించుకోవడం చాలా సంతోషంగా ఉన్నదన్నారు. కార్యక్రమంలో శాస్త్రవేత్త పైడి ఎల్లారెడ్డి, బిచ్కుంద పెద్దలు మల్లికార్జున్ అప్ప, కమల్ కిశోర్ భట్టాడ్, సంతోష్ అప్పా తదితరులు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా నవీద్

నవీద్‌ను అభినందిస్తున్న న్యాయవాదులు

ఎల్లారెడ్డి, జనవరి 26: ఎల్లారెడ్డి బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా న్యాయవాది మహమ్మద్ నవీద్ పర్వాజ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కోర్టు ప్రాంగణం ఆవరణలో శుక్రవారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో అతడిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నా రు. నవీద్‌ను న్యాయవాదులు గోపాల్‌రావు, నామ శ్రీనివా స్, సతీశ్, పద్మ పండరి, నామ శ్రీకాంత్, సాయిబాబా తదితరులు అభినందించారు.

మేరు సంఘం నూతన కార్యవర్గం

బాన్సువాడ టౌన్, జనవరి 26 : పట్టణంలోని మేరు సంఘం భవనంలో శుక్రవారం మేరు సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా హన్మాండ్లు, ప్రధాన కార్యదర్శిగా వెంకటి, కోశాధికారిగా లింగం, కార్యదర్శులుగా వెంకటేశ్, ఆంజనేయులు, కార్యవర్గ సభ్యులుగా వీరేందర్, సురేశ్, సాయినాథ్, మధుసూదన్, సురేశ్, సాయిలు, న్యాయ సలహాదారుడిగా భాస్కర్‌ను ఎన్నుకున్నారు.

అభివృద్ధి కోసం కలిసి పని చేద్దాం

ఎమ్మెల్యే మదన్‌మోహన్

ఎల్లారెడ్డి, జనవరి 26: ఎల్లారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి అందరం కలిసి పనిచేద్దామని ఎమ్మెల్యే మదన్‌మోహన్ అన్నారు. ఎల్లారెడ్డిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురికి కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడారు. ఎల్లారెడ్డికి త్వరలో సాఫ్ట్‌వేర్ కంపెనీ వచ్చే అవకాశం ఉన్నదని తెలిపారు. అధికారులు లంచం తీసుకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నియోజకవర్గానికి ఇప్పటికే రూ.70కోట్లకు పైగా నిధులు మంజూరయ్యాయని తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీవో ప్రభాకర్, నియోజకవర్గంలోని ఆయా మండలాల తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే మదన్‌మోహన్

పంచాయతీ భవనం ప్రారంభం..

నాగిరెడ్డిపేట మండలంలోని గోపాల్‌పేట గ్రామ పంచాయతీ నూతన భవనాన్ని, గ్రామంలోని రెండో వార్డులో సీసీ రోడ్డు పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ సునీతా కిరణ్, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

29న బీఆర్ఎస్ సమావేశం

నిజాంసాగర్, జనవరి 26: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు ఈనెల 29న జుక్కల్ నియోజకవర్గంలో పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు మాజీ ఎమ్మెల్యే హన్మంత్‌షిండే శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశాన్ని పిట్లంలోని రాజ రాజేశ్వర ఫంక్షన్ హాల్‌లో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. సమావేశానికి రాష్ట్ర, కేంద్ర కమిటీ ప్రతినిధులు ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరుకానున్నారని తెలిపారు. నియోజకవర్గంలోని ఆయా మండలాల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

ఎల్లారెడ్డి రూరల్, జనవరి 26: కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్యే మదన్‌మోహన్ శుక్రవారం ఎల్లారెడ్డిలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్ష, కార్యదర్శులు నాగరాజు, మెగావత్ కన్నీరామ్ తదితరులు పాల్గొన్నారు.